ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ

తేది : 07.10.2015

# సోలార్ పవర్ ప్లాంట్ ప్రతిపాదిత ప్రాంత పర్యటనను అడ్డుకున్న పోలీసులు పి.మధు ప్రభృతుల అరెస్టు

**- వామపక్ష పార్టీల ఖండన**

అనంతపురం జిల్లా ఎన్.పి.కుంటలో ఏర్పాటు చేయబోతున్న సోలార్ పవర్ ప్లాంటు భూముల రైతులను కలవడానికి వెళ్ళిన సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు, జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ తదితరులను పోలీసులు అరెస్టు చేయడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి 10 వేల ఎకరాలను ప్రభుత్వం సేకరించి పనులను ప్రారంభించింది. అసలైన భూ యజమానులకు నష్ట పరిహారం దక్కకుండా బినామి పేర్లతో అక్రమాలకు పాల్పడుతున్నారని, తమకు తీవ్ర నష్టం జరుగుతుందని భూముల స్వంత రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులను విచారించడానికి 07.10.2015న ఆ ప్రాంత పర్యటనకు వెళ్ళిన సిపిఐ(ఎం) నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. వాస్తవ సాగుదారులకు అన్యాయం చేసి బినామీలకు ప్రయోజనం చేకూర్చేందుకు జరుగుతున్న చర్యలు వెలుగులోకి రాకుండా అడ్డుకోవడానికే ఈ అరెస్టులు జరిగాయి.

ఎన్.పి.కుంట పవర్ ప్లాంట్ పనులు తక్షణం నిలిపివేయాలి. వాస్తవ భూయజమానులకు తగిన నష్ట పరిహారం చెల్లించాలి. అక్రమాలకు తావు లేకుండా పారదర్శకతను పాటించాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగుతున్న భూసేకరణలో దళిత, పేద రైతులు ఎలాంటి నష్ట పరిహారం లేకుండా వీధి పాలు చేయబడుతున్నారు. ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న రైతులు, అసైన్డ్ భూముల సాగుదారులందరికి తగిన నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.

ఇట్లు

| | | | |
|---|---|---|---|
| **వై.వెంకటేశ్వరరావు** | **కె.రామకృష్ణ** | **ఆర్. రమ** | **ఎం. వెంకట్‌రెడ్డి** |
| సిపిఐ(ఎం) | సిపిఐ | సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి | ఎంసిపిఐ(యు) |
| **ఎన్.మూర్తి** | **గుర్రం విజయకుమార్** | **జానకిరాములు** | **చిట్టిపాటి వెంకటేశ్వర్లు** |
| సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ న్యూడెమోక్రసి | సిపిఐ(ఎంఎల్) | ఆర్ఎస్‌పి | సిపిఐ(ఎంఎల్) |
| **బి.సురేంద్రరెడ్డి** | **సి.హెచ్. మురహరి** | | |
| ఫార్వర్డ్‌బ్లాక్ | ఎస్‌యుసిఐ | | |